www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు: 08 వెల : రూ.5.00
published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar | హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 164 | ఆదివారం | 24.11.2024

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681



# అది ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్

## యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం

- ప్రజలకు మేలు చేయాలన్నదే నా సంకల్పం
- ఎవరికీ నష్టం కలిగించే ఉద్దేశం నాకు లేదు
- భూ సేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తాం
- ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని.. ఇండస్ట్రియల్ కారిడార్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో యువత, మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రతిపాదించినట్టు సీఎం చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో లగచర్ల ఘటనపై సీపీఐ, సీపీఎం, ఎంసీపీఐ(యు), ఆర్ఎస్పీ, సీపీఐ (ఎంఎల్ - లిబరేషన్) తదితర పార్టీల నాయకుల ప్రతినిధుల బృందం సీఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో కలిసి ఒక వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా కొడంగల్

మిగతా 2లో..

# ఆ నినాదమే.. మహామంత్రంగా మారింది

**మహారాష్ట్రలో నిజమైన సామాజిక న్యాయమే గెలిచింది**

- అబద్ధాలు, మోసం ఘోరంగా ఓడిపోయాయి
- మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్ చేసింది
- మూడుసార్లు బీజేపీకి అధికారం కట్టబెట్టిన ఆరో రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచింది
- అఖండ విజయంపై ప్రధాని నరేంద్ర మోడీ హర్షం



**న్యూఢిల్లీ:**

మహారాష్ట్రలో 'మహాయుతి' అఖండ విజయంపై ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ప్రసంగించారు. మహారాష్ట్రలో అభివృద్ధి, సుపరిపాలన, నిజమైన సామాజిక న్యాయమే గెలిచాయని.. అబద్ధాలు, మోసం ఘోరంగా ఓడిపోయాయన్నారు. మహారాష్ట్ర అన్ని రికార్డులను బ్రేక్ చేసిందన్న ప్రధాని మోదీ.. గత 50 ఏళ్లలో ఏ పార్టీ గానీ, ఎన్నికల ముందు ఏర్పాటైన కూటమి గానీ ఇంతటి ఘన విజయం

మిగతా 2లో..

## నా గెలుపు మీ విజయమే

- వయనాడ్‌లో 4 లక్షలకు పైగా మెజార్టీతో గెలుపు
- పార్లమెంట్‌లో వయనాడ్ గొంతుకనవుతా..
- వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు
- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ



2



2

## మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు

- 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ చేసింది
- తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారు
- ఇక్కడ గ్యారంటీలు అమలు చేయకపోవడమే అక్కడ ప్రభావం చూపించాయి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రాలేదు

**కాంగ్రెస్‌పై ఎంత ప్రజావ్యతిరేకత ఉందో అర్థమవుతుంది**

- ఆ పార్టీ కులం, మతం పేరుతో ప్రచారం చేసింది
- రాహుల్‌గాంధీ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



2

## పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకుపోయారు

**సీఎం రేవంత్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారు**

- ఏ తప్పు చేయని పట్నం నరేందర్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టారు
- నరేందర్‌రెడ్డి ప్రజలకోసం పోరాటం చేస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- చర్లపల్లి జైలులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి పరామర్శ

2





## నేను అస్సలు ఊహించలేదు

- ఓటమిని అంగీకరిస్తున్నాం.. ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తాం
- పార్టీ కోసం కృషి చేసిన వారికి నా ధన్యవాదాలు
- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

2



## తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

- కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయం
- ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారు
- మహారాష్ట్రలో కాంగ్రెస్ ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మలేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

2

## పిల్లల ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా?

- 11 నెలల్లో 42 మంది విద్యార్థులు చనిపోయారు
- కాంగ్రెస్ సర్కార్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థినికి పరామర్శ



2




## కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్

- అమృత్ టెండర్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- శోధ సంస్థతో తనకు సంబంధం లేదు
- నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు
- రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌రెడ్డి

2

## భద్రాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- ఆలయ అభివృద్ధిపై అధికారులతో చర్చ
- ముఖ్యమంత్రితో చర్చించి నిధులను మంజూరు చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

2



# నా గెలుపు మీ విజయమే

**న్యూఢిల్లీ:**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ తన తొలి ఎన్నికల సమరంలోనే ఘన విజయాన్ని అందుకున్నారు. వయనాడ్ లోక్ సభ ఉపఎన్నికలో 4,08,036 ఓట్ల మెజార్టీతో ఆమె అద్భుత విజయాన్ని సాధించారు. తన విజయంపై ప్రియాంక స్పందిస్తూ... వయనాడ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మీరు నాపై ఉంచిన నమ్మకానికి ఎంతో సంతోషిస్తున్నానని చెప్పారు. ఈ విజయం మీదేనని అన్నారు. పార్లమెంట్ లో మీ గొంతుకనవుతానని... వయనాడ్ గళం వినిపించేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. మరోవైపు సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో, సోమవారమే ఎంపీగా ప్రియాంకా గాంధీ ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. తన సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి లోక్ సభలోకి ప్రవేశించి... ఎంపీగా ఆమె ప్రమాణస్వీకారం చేయనున్నట్టు సమాచారం. గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు పార్లమెంట్ ఉభయ సభల్లో ఉండటం గమనార్హం. ఇప్పటికే రాహుల్ గాంధీ లోక్ సభలో, సోనియాగాంధీ రాజ్యసభలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పుడు ప్రియాంక లోక్ సభలోకి అడుగుపెట్టబోతున్నారు.

# అది ఫార్మా సిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్

**(మొదటి పేజీ తరువాయి)**

నియోజకవర్గం అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను వామపక్ష నేతలకు సీఎం సమగ్రంగా వివరించారు. కొడంగల్‌లో ఏర్పాటు చేయబోయేది ఫార్మా సిటీ కాదని నేతలకు చెప్పారు. కొడంగల్ ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యత అని.. సొంత నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని చెప్పారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం కల్పించాలన్న ఆలోచనే తప్ప.. ఎవరికీ నష్టం కలిగించే ఉద్దేశం తనకు లేదన్నారు. ఉపాధికి అవకాశాలు పెంచే దిశగా ఇండస్ట్రియల్ కారిడార్‌లో కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. భూసేకరణ విషయంలో పరిహారం పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామన్నారు. సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, ఇతర నాయకులు సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

**రైతు సదస్సు మూడు రోజులపాటు నిర్వహించండి...**

ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్‌లో నవంబర్ 30న జరగనున్న




రైతు సదస్సులో రాష్ట్రంలోని రైతులంతా పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమంలా నిర్వహించాలని సూచించారు. శనివారం ఆయన వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించారు. రైతు సదస్సుపై ప్రధానంగా చర్చించారు. వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెలకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ పామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, వివిధ కంపెనీల వినూత్న ఉత్పత్తులన్నీ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు అన్నింటినీ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలన్నారు. రైతులు అప్పటికప్పుడు వచ్చి వెళ్లేలా కాకుండా, వారికి అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.



# భద్రాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**ప్రజానావ, భద్రాచలం:**

ఇందిరమ్మ రాజ్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేసి తీరతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయ అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. తొలుత ఆలయం వద్దకు వచ్చిన మంత్రికి మంగళ వాయిద్యాలు, పూలమాలలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలోని సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి ఉపాలయంలోని లక్ష్మీ తాయారు అమ్మవారి ఆలయంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంత్రితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో గతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. అక్కడ కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. లెక్కల్లో చాలా తేడాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి పట్టణ శివారులోని ఓ ఫంక్షన్ హాలులో భద్రాచలం అభివృద్ధిపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా మొదటి విడత రూ.68 కోట్లతో స్థల పరిశీలన పనులు త్వరలోనే మొదలు పెడతామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మరిన్ని నిధులను మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

# మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు

**ప్రజానావ, హైదరాబాద్:**

మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ ప్రజలు నమ్మలేదు అని స్పష్టం అయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆయన ట్విట్టర్ (ఎక్స్) వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారని, తెలంగాణలో మహిళలకు రూ. 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్ర లో రూ. 3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసారా ధోఖ, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్రలో తీవ్ర ప్రభావం చూపెట్టాయన్నారు. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర లోని ముంబయి, షోలాపూర్ , పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్ర లో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టమైందన్నారు హరీష్ రావు. బీజేపీ పార్టీ.. హేమంత్ సోరేన్ పై పెట్టిన అక్రమ కేసులు, అరెస్టులు, పార్టీ చీల్చే ప్రయత్నాలను జార్ఖండ్ ప్రజలు తిప్పి కొట్టారని, బీజేపీ కక్ష సాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయింది. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆ నినాదమే.. మహామంత్రంగా మారింది

**(మొదటి పేజీ తరువాయి)**

సాధించలేదన్నారు. వరుసగా మూడుసార్లు భాజపాకు అధికారం అందించిన ఆరో రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిందని తెలిపారు. హరియాణా ఎన్నికల తర్వాత మహారాష్ట్ర నుంచి వచ్చిన అతిపెద్ద సందేశం ఐక్యతేనని పేర్కొన్నారు. 'ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం (ఏక్ హై తో సేఫ్ హై..)' అనే నినాదమే ఇప్పుడు దేశానికి మహా మంత్రంగా మారిందని చెప్పారు.

**కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాల్..!**

కాంగ్రెస్ అర్బన్ నక్సలిజం దేశానికి సవాల్‌గా మారిందని, దాని రిమోట్ కంట్రోల్ దేశం వెలుపల ఉందని విమర్శించారు. అధికారం కోసం దురాశతో కులతత్వం అనే విషాన్ని వ్యాపింపజేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో అస్థిరతను సృష్టించేందుకు యత్నించిన, ద్రోహానికి పాల్పడిన కొందరిని ఓటర్లే



శిక్షించారని ప్రధాని అన్నారు. దేశానికి ప్రథమస్థానం ఇచ్చేవారితోనే తప్ప కుర్చీకి ప్రాధాన్యం ఇచ్చేవారితో ఓటర్లు ఉండరని వ్యాఖ్యానించారు. దేశ ప్రజల ఆకాంక్షలను 'ఇండియా' కూటమి అర్థం చేసుకోలేకపోయిందని తెలిపారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం మాత్రమే ప్రజలకు ఆమోదయోగ్యమైనదని.. ప్రపంచంలోని ఏ శక్తీ ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పరాన్నజీవి పార్టీగా మారిపోయిందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం దానికి కష్టతరంగా మారిందన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలకు వక్ఫ్‌బోర్డే ఓ ఉదాహరణ అని విమర్శించారు.

# నేను అస్సలు ఊహించలేదు..

**న్యూఢిల్లీ:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్ని తాను ఊహించలేదని కాంగ్రెస్ అగనేత రాహుల్ గాంధీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార మహాయుతి కూటమి విజయం సాధించింది. మహాయుతి కూటమికి నేతృత్వం వహిస్తున్న బీజేపీ 288 స్థానాల్లో ఏకంగా 130 స్థానాల్లో విజయం సాధించింది. ఇతర మిత్ర పక్షాలతో కలిసి మెజార్టీని సాధించారు. దీంతో రెండోసారి మహాయతి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ తరుణంలో మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. మహారాష్ట ఫలితాల్ని నేను ఊహించలేదు. ఓటమిని అంగీకరిస్తున్నాం. ఓటమికి గల కారణాల్ని విశ్లేషిస్తామని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ పార్టీకి మద్దతిచ్చిన ఓటర్లకు, సోదరీమణులందరికీ, పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు'అని అన్నారు. మరోవైపు జార్ఖండ్ ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. జార్ఖండ్‌లో ఇండియా కూటమి విజయం రాజ్యాంగంతో పాటు నీరు, అటవీ, భూమి రక్షణ విజయం'అని



రాహుల్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, జేఎంఎం నేతృత్వంలోని ఇండియా కూటమి విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో హేమంత్ సోరెన్ నేతృత్వం వహిస్తున్న జేఎంఎం 34 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆ తర్వాతి స్థానంలో కాంగ్రెస్ నిలించింది.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్‌కు 30 సీట్లు కూడా రాలేదు

**ప్రజానావ, హైదరాబాద్:**

ఆర్థిక రాజధాని, వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే మహారాష్ట్రలో బీజేపీ గెలవడం సంతోషకరమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిన డబల్ ఇంజన్ సర్కార్‌పై మహారాష్ట ప్రజలు అత్యధిక ఓట్లు, సీట్లు ఇచ్చారని, గత పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్‌లు ఎత్తివేస్తారని చేసిన ప్రచారంతో కాంగ్రెస్ లబ్ధి పొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కులం, మతం, భాష పేరుతో గురివింద గింజ సామెతగా ప్రచారం చేసిందని, అన్ని రకాల నష్టాలకు, ప్రజల ఇబ్బందులకు గురి చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీకి మతిమరుపు పెరిగిపోయిందని, అత్యధిక కాలం ఈ దేశంలో కాంగ్రెస్ పాలించింది అనే అంశాన్ని మరిచిపోయారన్నారు. అంతటికీ బీజేపీ కారణం అని ప్రచారం చేస్తున్నారని, జార్ఖండ్, మహారాష్టల్లో కలిపితే ఆ పార్టీ 30 సీట్లు దాటే పరిస్థితి లేదన్నారు. మహారాష్ట్రలో విపక్ష హోదా కూడా కాంగ్రెస్‌కు రాలేదు అని, రాజ్యాంగాన్ని చేతబట్టుకుని కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. 'బీజేపీ నేతృత్వంలో మూడో సారి అధికారంలోకి వచ్చాం. పెద్దల సూచన మేరకు శివసేనను తీసుకొని పోటీ చేసి గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం కోసం వెన్నుపోటు పొడిచారు. కాంగ్రెస్‌తో ఉద్ధవ్ ఠాక్రే జత కట్టారు.



బీజేపీ పలు రాష్ట్రాల్లో రెండు, మూడు నాలుగో సారి అధికారంలోకి వచ్చాం. కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితం అయింది. బై ఎలక్షన్స్‌లో కూడా బీజేపీ సత్తా చాటింది. యూపీలో 9 సీట్లను ఎస్పీకి కాంగ్రెస్ అప్పగించింది. అయినా అక్కడ 7 సీట్లు బీజేపీ గెలిచింది. మహారాష్టలో గత ఎన్నికల్లో 44 సీట్లు కాంగ్రెస్ గెలిస్తే ఇప్పుడు అందులో సగం కూడా గెలవలేక పోయింది. మహారాష్టలో నాలుగు విమానాలు సిద్ధం చేశారు. ఫలితాలు రాగానే ఎమ్మెల్యేలను తరలించేందుకు అద్భుత ప్లానింగ్ చేసింది. ప్రజల నాడి నీ పసిగట్టలేక మరోసారి ప్రజల ముందు నవ్వుల పాలు అయింది. బాలసాహెబ్ ఠాక్రే సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్‌తో కలిసినందుకు బాలాసాహెబ్ ఠాక్రేను నమ్మేవాళ్ళు అందరూ మూకుమ్మడిగా మోడీ నేతృత్వంలోని పార్టీలకు ఓటు వేశారు. ఉద్ధవ్ ఠాక్రే కు వచ్చిన ఓట్లు కూడా శివసేన వ్యతిరేక ఓట్లు.. రాజకీయ అవకాశ వాదం, అహంకారానికి మహారాష్ట ప్రజలు బుద్ధి చెప్పారు. జార్ఖండ్‌లో అనుకున్న ఫలితాలు సాధించలేకపోయాము. గతంలో బీజేపీకి వచ్చిన ఓట్లను, సీట్లను జార్ఖండ్‌లో నిలబెట్టుకోగలిగాం.. సంజయ్ రౌత్ ఒక సిగ్గులేని రాజకీయ నేత.. పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ వచ్చినప్పుడు ఈవీఎంల గురుంచి ఎందుకు మాట్లాడలేదు. తెలంగాణలో, కర్ణాటకలో, హిమాచల్‌లో వాళ్లు గెలిస్తే ఈవీఎంలు బాగున్నట్టు.. wబీజేపీ గెలిస్తే ఈవీఎంలు టాంపర్ అయినట్టు.. ఇతర దేశాలకు వెళ్లి దేశం పట్ల, మోడీ పట్ల విషం చిమ్మడం కాంగ్రెస్‌కు అలవాటు అయింది. వయనాడ్‌లో బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది.. బీజేపీ సాధారణ కార్యకర్తను అక్కడ పోటీకి నిలబెట్టింది. నాందేడ్‌లో బీజేపీ గెలవబోతుంది. మహారాష్ట కీలకమైన రాష్ట్రం. మహారాష్ట ప్రజలకు కృతజ్ఞతలు. రేవంత్‌రెడ్డి ప్రచారం పని చేయలేదు. ఆయన వసూల్ చేసి పంపించిన డబ్బులు పనిచేయలేదు.. ఇక్కడ టీఆర్ఎస్ పోవాలని, 6 గ్యారంటీల కోసం కాంగ్రెస్‌కు తెలంగాణలో ఓటు వేశారు' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోంది

**ప్రజానావ, కరీంనగర్ బ్యూరో:**

తెలంగాణలో ప్రజా తిరుగుబాటు రాబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ యుద్ధం ప్రకటించబోతోందన్నారు. మహారాష్ట్రలో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కాంగ్రెస్ కూటమిని నమ్మలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కూటమి ముక్కలు కావడం ఖాయమన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు మొదలుకాబోతున్నాయని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యేలే కూలుస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా మహారాష్ట్రలో పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే ఒక్క హామీలను అమలు చేయలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.



# కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్

**ప్రజానావ, ఖైరతాబాద్:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను వ్యాపారవేత్త సృజన్‌రెడ్డి వేశారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా తనపై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని సృజన్ రెడ్డి తెలిపారు. 2011లో శోధ కన్ స్ట్రక్షన్స్ ప్రారంభమయిందని.. దీనికి ఎండీగా దీప్తిరెడ్డి వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఆ కంపెనీలో తనకు షేర్లు లేవని... ఆ సంస్థతో తనకు లింక్ పెట్టి కేటీఆర్ తప్పడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమృత్2లో ప్యాకేజీ1 కాంట్రాక్ట్ ను ఏఎంఆర్, శోధ, ఐహెచ్ పీ సంస్థలు జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నాయని సృజన్ రెడ్డి తెలిపారు. కేటీఆర్ చెపుతున్నట్టు జాయింట్ వెంచర్ లో శోధకు 80 శాతం కాకుండా 29 శాతం మాత్రమే వాటా ఉందని చెప్పారు. ఆన్ లైన్లో టెండర్లను పిలిచారని, పారదర్శకంగానే కేటాయింపులు జరిగినప్పటికీ... కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

# పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకుపోయారు

**ప్రజానావ, ఉప్పల్:**

పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకుపోయారని బీఆర్ఎస్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చర్లపల్లి జైల్లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ నేతలు కలిసి పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి కక్ష పూరిత వైఖరి కారణంగా చేయని తప్పుకు జైల్లో నరేందర్‌రెడ్డి శిక్ష అనుభవిస్తున్నారని తెలిపారు. కొడంగల్‌లో దళిత, గిరిజన, బహుజన భూములు గుంజుకొని అక్కరలేని ఫార్మా విలేజ్‌ను రుద్దుతున్నారని మండిపడ్డారు. వారికోసం పోరాటం చేయండని చెబుతూ బాధపడుతున్నారన్నారు. సంగారెడ్డి జైలు నుంచి చర్లపల్లి జైలు వరకు తప్పు చేయని అమాయకులు జైల్లో ఉన్నారన్నారు. కానీ కొడంగల్ నుంచి కొండారెడ్డి పల్లె వరకు అరాచకాలు చేస్తున్న దుర్మార్గులు గద్దెనెక్కి కూర్చున్నారని తెలిపారు. కొడంగల్‌లో అర్ధరాత్రి పూట ఇళ్లపై పడి మహిళలు, పిల్లలపై అరాచాకలు చేస్తూ పేద రైతుల భూములు గుంజుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ 85 ఏళ్ల సాయిరెడ్డి అనే వ్యక్తి పై పగబట్టారు. రేవంత్ రెడ్డి కోసం ఆయన మొన్నటి ఎన్నికల్లో పనిచేశారని తెలిపారు. కానీ ఆయన ఇంటికి అడ్డంగా గోడకట్టి తోవ లేకుండా చేశారు. ఆ క్షోభ, అవమానంతో ఆయన ఆత్మహత్య




చేసుకున్నారని అన్నారు. నియంతలు, దుర్మార్గుల పాలనలోనే ఇలాంటి సంఘటనలు చూస్తుంటాం. గతంలో మేము అధికారంలో ఉన్నాం. ఎప్పుడైనా ఇలాంటి ఘటనల గురించి విన్నామా? అని ప్రశ్నించారు. సొంత ఊరు, సొంత నియోజకవర్గమైతే నీ సామ్రాజ్యమా, నువ్వు చక్రవర్తివా? వెయ్యి ఏళ్లు బతకటానికి వచ్చావా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కుంభకోణాలు, ఫార్మా విలేజ్ పేరుతో దౌర్జన్యాలు, పేద, గిరిజన రైతుల కుటుంబాల మీద అర్ధరాత్రి బందిపోట్ల మాదిరిగా పోలీసులు దాడి చేస్తున్నారని తెలిపారు. అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా దౌర్జన్యం చేస్తూ సాయిరెడ్డి, గురువా రెడ్డి లాంటి వాళ్లు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేశారని తెలిపారు. సొంత గ్రామంలో చేస్తున్న అరాచకాల పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. నీ కన్నా పెద్ద పెద్ద నియంతలు కూడా కొట్టుకుపోయారన్నారు. మా నేత నరేందర్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నాడు. పేదలు, గిరిజన రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారని తెలిపారు. మహబూబాబాద్ లో మేము చేపట్టనున్న ధర్నా బాగా చేయాలంటూ మాకు ఉత్సాహానిచ్చారన్నారు. నరేందర్ రెడ్డి చేయని తప్పునకు జైల్లో ఉన్న 30 మంది అమాయక రైతుల కుటుంబాలకు ఒకటే చెబుతున్నాం మీరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీ వెనుక కేసీఆర్ ఉన్నారని భరోసా ఇచ్చారు. తప్పకుండా న్యాయం, ధర్మం గెలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి మిమ్మల్ని నాలుగు రోజులు జైల్లో పెట్టవచ్చు.. కానీ ఆయనకు మళ్లీ రాజకీయ జీవితం లేకుండా చేసే బాధ్యత మీ మీద ఉందన్నారు.

**అబద్ధాలు మాని.. హామీల అమలుపై దృష్టి పెట్టండి...**

తెలంగాణకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదని విమర్శించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను అక్కడి ప్రజలు తిరస్కరించారని, రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు మాని హామీల అమలుపై దృష్టి సారించాలన్నారు. మహారాష్ట్ర ఫలితాలతో కాంగ్రెస్ మరింత బలహీనపడిందన్నారు. రాజకీయ కక్షసాధింపు చర్యలకు ఝార్ఖండ్ ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. విజయం సాధించిన జేఎంఎం, ఏక్‌నాథ్ శిందే, అజిత్ పవార్‌కు అభినందనలు తెలిపారు.

# పిల్లల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

**ప్రజానావ, ఖైరతాబాద్:**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమీక్షించాలని డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత శనివారం పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# బకాయిలు కొండంత.. వచ్చినవి గోరంత!

**ఎల్లారెడ్డిపేట మండలంలో 24 పంచాయతీలున్నాయి. 46,270 మంది జనాభా ఉన్నారు. ప్రతి నెలా రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ), కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. ప్రతి నెలా రూ. 12,95,560ల చొప్పున ఏడాదికి రూ. 1,55,46,720 మంజూరు కావాల్సి ఉంది. గడిచిన 36 నెలల్లో 11 నెలల డబ్బులు రూ.1,42,51,160 మాత్రమే జమయ్యాయి. మిగిలిన 25 నెలలకు సంబంధించిన రూ.3,23,89,000 రావాల్సి ఉంది. ఈ ఒక్క మండలమే కాదు. జిల్లాలోని అన్ని మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.**

**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట :**

జిల్లాలో 255 గ్రామ పంచాయతీల్లో 3 వేలలోపు జనాభా కలిగినవి 244 ఉన్నాయి. 3 వేల నుంచి 8 వేల జనాభా ఉన్నవి 27, 8 వేలకు పైగా జనాభా ఉన్నవి నాలుగు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవల విడుల చేసిన నిధుల్లో స్వచ్ఛదనంపచ్చదనంలో భాగంగా 3 వేలలోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 50 వేలు, 3 వేల నుంచి 8 వేల వరకు జనాభా కలిగిన వాటికి రూ. 75 వేలు, 8 వేలు పైబడిన గ్రామ పంచాయతీలకు రూ. 99,769 చొప్పున నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 42 గ్రామ పంచాయతీల ట్రాక్టర్ల ఈఎంఐలు, 197 గ్రామ పంచాయతీల్లో విద్యుత్తు ఛార్జీలు, 1244 మంది మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు నెలకు రూ. 9,500 చొప్పున లెక్కించి నిధులను విడుదల చేసింది.

**ఖజానాలో డబ్బులు లేక...**

గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు సకాలంలో మంజూరు కాకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. ఎక్కడికక్కడే సమస్యలు పేరుకుపోతుండగా నిధుల లేమితో పరిష్కారం లభించడం లేదు. పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసి, ప్రత్యేక పాలన కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఖజానాలో డబ్బులు లేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో గడిచిన మూడేళ్లలో 5 సార్లు మాత్రమే ఎస్ఎఫ్‌సీ నిధులు, ఆరుసార్లు కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు రెండూ కలిపి సుమారు 25 శాతం విడుదలయ్యాయి. క్రమం తప్పకుండా నిధులు రాకపోవడంతో పంచాయతీలకు వచ్చే ఆదాయంపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. చెత్త ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులు, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలు, తాగునీటి క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, ఫాగింగ్ తదితర పారిశుద్ధ్య పనులతో పాటు చిన్నపాటి సమస్యలను పరిష్కరించేందుకు తమ జేబులో నుంచి డబ్బులు వెచ్చించాల్సి వస్తోందని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు బిల్లులు, తాగునీటి మోటార్ల మరమ్మతులు తదితర పనులు అధికారులకు భారంగా మారుతున్నాయి. అక్టోబరులో ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం, ట్రాక్టర్ల ఈఎంఐలు, విద్యుత్తు ఛార్జీలు, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలకు దాదాపు రూ.3,49,37,629 ప్రత్యేక అభివృద్ధి నిధులను జిల్లాకు విడుదల చేసి, సరిపెట్టుకుంది. ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ప్రత్యేక నిధులు కొంతమేరకు ఉపశమనం కలిగినా నూతన నిర్మాణాలు, పెద్ద మరమ్మతులు చేపట్టలేని దుస్థితి నెలకొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన బకాయిలు కొండంత కాగా, విడుదలైన నిధులు గోరంత అన్న చందంగా ఉంది. అరకొర నిధులతో పల్లెల్లో ప్రగతి ప్రశ్నార్థకంగా మారింది



# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

**విద్యా భోదనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి**
**విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**ప్రజానావ, గంభీరావుపేట:**

ప్రభుత్వ పాఠశాలలో, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపునకు కృషి చేయాలనీ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రం లోని కే.జీ. టు పీ.జీ మరియు దమ్మన్నపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శనీవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాల పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. అనంతరం విద్యాలయం ఆవరణలో పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యత లను పరిశిలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, టీచర్లు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డికి సన్మానం

**కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు**
**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు**
**మహమ్మద్ షాబుద్దీన్**



**ప్రజానావ, చిగురుమామిడి:**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని చిగురుమామిడి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు,నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. దశాబ్దాల కాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన తిరుపతిరెడ్డిని గుర్తించి పార్టీ అధిష్టానం,మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేయాలని, రైతన్నల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని షాబుద్దీన్ వెల్లడించారు.కంది తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కూమర్,సుందరగిరి గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుళ్ల కనకయ్య,బురికిజాల రాజన్న, విజా జిల్లా కన్వీనర్ కంది నాగరాజు,ఆది మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దర్శినిపై కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష

**అధికారులకు కీలక ఆదేశాలు జారీ**

**ప్రజానావ, కరీంనగర్:**



కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం తెలంగాణ దర్శిని కార్యక్రమంపై పర్యాటక శాఖ కమిటీ సమావేశం కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను పర్యాటక, చారిత్రక ప్రాంతాల సందర్శనకు తీసుకెళ్లనున్నారు.రెండో తరగతి నుంచి డిగ్రీ వరకు చదివే విద్యార్థులను నాలుగు కేటగిరీలుగా విభజించి..ఎకో టూరిజం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, వారసత్వ, సాంస్కృతిక ప్రదేశాలకు, పార్కులకు తీసుకెళ్లనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 202425 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది విద్యార్థులను పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్ళనున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలు,చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులను తీసుకెళ్లే పర్యాటక ప్రాంతాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా టూరిజం ఇన్ చార్జి అధికారి రాంబాబుకు పలు సూచనలు చేశారు.మొదట కేజీబీవీలు, మోడల్ స్కూళ్లో చదివే విద్యార్థినులను విహారయాత్రలకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. వీరితో పాటు అదనంగా జిల్లా నుంచి గిరిజన విద్యార్థులు 70 మంది వెళ్ళనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, ఆర్టీసీ ఆర్ఎం సుచరిత, డీఐఈఓ జగన్మోహన్ రెడ్డి, ఆర్కియాలజీ ఏడీ సాగర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జనార్ధన్, దేవాదాయ, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మెగా బ్లడ్ డొనేషన్ విజయవంతం

**మెగా బ్లడ్ డొనేషన్ విజయవంతం**
**ఫిట్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి దుస్స.కుమార్**

**ప్రజానావ, కాగజ్‌నగర్:**



ప్రతిజ్ఞ దివాస్ సందర్భంగా శనివారం కోసిని గ్రామం, కాగజనగర్లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆద్వర్యంలో డాక్టర్.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఐపీస్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం రన్, హెల్త్ క్యాంప్స్, బ్లడ్ డొనేషన్ క్యాంపు లు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రతిజ్ఞ దివాస్ సందర్భంగా మెగా బ్లడ్ డొనేషన్ కాంప్ నిర్వహించడం జరిగింది. మొదటగా డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బ్లడ్ డొనేట్ చేసి ప్రారంభించారు. రక్తదానం తరువాత మాట్లాడుతూ రక్తదానం మంచిదని, ఎంతో మంది తలసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రతి సారి అవసరం ఉంటుందన్నారు. ప్రతి ఒక్క ఆరోగ్యవంతులు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 100యూనిట్ల బ్లడ్ ను డొనేట్ చేశామని ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి దుస్స.కుమార్ తెలిపారు, బ్లడ్ డొనేట్ చేసిన వారికి సర్టిఫికెట్ చీఫ్ గెస్ట్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అందించారు. బ్లడ్ డొనేట్ చెయ్యడానికి ముందుకు వచ్చిన అందరికి ఆర్గనైజర్ ధన్యవాదాలు తెలిపారు.



# అయ్యప్ప స్వాములకు ఆది శ్రీనివాస్ అన్నదానం

**ప్రజానావ, వేములవాడ :**

వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్ లో సత్యం రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ బిల్డింగ్ లో అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఉచితంగా రోజు నిత్యాన్నదానం (బిక్షను) దాతల సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అయ్యప్ప స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని, స్వయంగా స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు వేములవాడ పట్టణంలో ఉచితంగా నిత్యాన్నదానం భిక్షను ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు. సేవా కార్యక్రమాల్లో ముందున్న చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నూగురి మహేష్, కూరగాయల శ్రీశైలం, పిల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే
# జైలు శిక్ష, జరిమానా తప్పదు

**ప్రజానావ, వేములవాడ :**

మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే జైలు, జరిమానా తప్పదని వేములవాడ టౌన్ సీఐ హెచ్చరించారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టుబడ్డారు. వీరిని పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష, రూ.1000 జరిమానా, ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, రూ.1500 జరిమానా, 19 మందికి ఒక్కొక్కరికి రూ. 1500 జరిమానా విధిస్తూ వేములవాడ జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ సీఐ ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి, ఇంకెప్పుడు మద్యం తాగి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ

ప్రతిరోజూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరుగుతుందన్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లి తండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని హెచ్చరించారు. ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**ప్రజానావ, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్ లను నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షుడు బుస్సా దశరథం నియామకపత్రం అందజేశారు. బుస్సా దశరథం మాట్లాడుతూ ఆదివారం నిర్వహించనున్న ఆర్యవైశ్య మహాసభ కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథంకు, సభ్యులకు కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్ లు కృతజ్ఞతలు తెలిపారు.


# గ్రామపంచాయతీలో ఓటర్ల లిస్టు వివరాలు




**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ అర్బన్ మండలంలోని శభాశ్పల్లి గ్రామ పంచాయతీ ఓటర్ల లిస్ట్ వివరాలు కింది విధంగా ఉన్నాయి. గ్రామంలో 8 వార్డులు ఉన్నాయి. అందులో పురుష ఓటర్ల సంఖ్య 282 కాగా.. మహిళలు 291 ఓటర్లు ఉన్నారు. అతి త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు రానున్న తరుణంలో గ్రామంలో పలు పార్టీల నాయకులు వ్యూహాలకు పదును పెడుతున్నారు

# వరల్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ గా ప్రదీప్ కుమార్











**ప్రజానావ, హైదరాబాద్:**

రష్యాలో జరుగుతున్న వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో హైదరాబాదీ క్రీడాకారుడు పెరుమాళ్ల ప్రదీప్ కుమార్ సత్తా చాటారు. పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్) నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ప్రదీప్ కుమార్ మూడు విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచి రష్యాలో తెలంగాణ ఖ్యాతిని విస్తరింపజేశారు. డెడ్ లిఫ్ట్ విభాగంలో 160 కిలోలు, ఓవరాల్ గా 390 కిలోలు ఎత్తడం ద్వారా మొదటి స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. 6264 ఏండ్ల మాస్టర్స్ కేటగిరీలో ఛాంపియన్ గా నిలిచారు. డబ్ల్యూపీఎఫ్ ప్రెసిడెంట్ కుకులిన్ డీయూ, చీఫ్ జడ్జి అర్సోవ్ చేతుల మీదుగా ప్రదీప్ బంగారు పతకాలు అందుకున్నారు. రష్యాలోని నోవోసిబిర్క్ నగరంలో జరుగుతున్న పోటీల్లో భారత దేశం నుంచి నలుగురు క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రదీప్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తుండటం విశేషం. 75 కిలోల కేటగిరీలో రెండు విభాగాల్లో పోటీ పడగా.. రెండింటిలోనూ మొదటి స్థానంలో నిలవడం విశేషం. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.. బంగారు పతకాలు సాధించడం ఆనందంగా ఉన్నదన్నారు. కొన్నేండ్లుగా చేస్తున్న తన కఠోర సాధనకు ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు, ట్రెయినర్స్ కు , పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కు, మద్ధతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.


MULA SRINIVASULU, LLM., MBA.,
.D. TO CHIEF MINISTER
VERNMENT OF TELANGANA

Room No.3, 6th
Dr.B.R.Ambedkar Tel
Secretariat Hyd
Ph.No. 040-234
Fax No. 040-234

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12226/CMRF-LOC/2024, Dated:23-11-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:17-11-2024
2. LOC Lr.No. 11599/CMRF-LOC/2024, Dated: 06-11-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Smt. G. Manjula, W/O Sri. G. Rajaiah, H.No.4-52, Hanumajipet, Vemulawada, Rajanna Siricilla Dist. to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo IVIG. in addition to the previous LOC. Dated 06-11-2024.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
Sri Srinivas Aadi ,
Hon'ble Vemulawada - Govt WHIP

Copy to:
Smt. G. Manjula,
W/O Sri. G. Rajaiah,
H.No.4-52, Hanumajipet, Vemulawada, Rajanna Siricilla Dist.

# ఎల్ఓసీ మంజూరు అందించిన ప్రభుత్వ విప్

**ప్రజానావ, వేములవాడ :**

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన జి.మంజుల అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స అవసరం ఉందని తెలుసుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడి మంజులకు ప్రత్యేకమైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంగా వెంటనే రూ.2.50 లక్షలు మంజూరు చేయించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# పీడీఎస్ బియ్యం పట్టివేత, కేసు నమోదు

**ప్రజానావ, ముస్తాబాద్:**

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామ శివారులో శనివారం ఉదయం 5 గంటల సమయంలో ఆటోలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముస్తాబాద్ కు చెందిన చదువుల భాస్కర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి ఐదు క్వింటళ్ల పీడీఎస్ బియ్యం, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆవునూరుకి చెందిన మరో వ్యక్తి ఆనరాశి రాజేష్ అనే వ్యక్తి వద్ద 7 క్వింటళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు ఒక ఆటోను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్ఐ సీహెచ్ గణేశ్ తెలిపారు.

# అనుమతుల్లేని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులపై నాన్ బెయిలేబుల్ కేసులునమోదు చేయాలి

- పోలీస్ కానిస్టేబుల్ ముసుగులో ఎస్సై,కానిస్టేబుల్ కోచింగ్ సెంటర్ నిర్వహణ
- నిరుద్యోగుల సర్టిఫికెట్లతోనే ఫీజుల బేరాలు
- ఉద్యోగం వస్తే ఒక రేటు రాకపోతే మరో రేటు
- జిల్లాలో కోచింగ్ ఇన్స్టిట్యూట్ల,డిఫెన్స్ అకాడమీలా ఇష్టారాజ్యం
- సరైన సౌకర్యాలు లేకుండానే నిరుద్యోగుల నుండి లక్షల్లో ఫీజులు వసూలు
- కోచింగ్ ఇన్స్టిట్యూట్ల & డిఫెన్స్ అకాడమీ లపై ఐటి దాడులు నిర్వహించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్రసహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ డిమాండ్



**ప్రజానావ, కరీంనగర్ :**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎటువంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తు నిరుద్యోగులతో కోచింగ్ సెంటర్ నిర్వహకులు చేలగాటం ఆడుతున్నారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బామండ్లపల్లి_యుగంధర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఆనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ నగరంలో విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఎటువంటి అనుమతులేకున్న నేలకొల్పి సరైన సౌకర్యాలు కల్పించకుండా అంబేద్కర్ స్టేడియాన్ని అడ్డగా చేసుకోని నిరుద్యోగుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. సరైన ఫ్యాకల్టి,ఆకమ్మడేషన్ లేకుండ ఇరుకిరుకు గదుల్లోఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్1,2,3,4 బోధించుతూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అదేవిధంగా కోచింగ్ సెంటర్ల కనుగుణంగా హాస్టల్ ఏర్పాటు చేసి డబ్బులే కాకుండా, విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లను కూడా లాక్కొని వారి వద్ద పెట్టుకుంటున్నారనని ఆరోపించారు. ఉద్యోగం వస్తే ఒక రేటు , రాకపోతే మరో రేటు అంటూ నిరుద్యోగ తీవ్రతను ఆసరా చేసుకుని నగరంలోని ఇన్‌స్టిట్యూట్‌లు నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నాయని మండిపడ్డారు. తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ప్రైవేటు కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు వద్ద డబ్బులు దండుకొని గాలికి వదిలేశారని విమర్శించారు. పేరుకే ఇన్‌స్టిట్యూట్‌లు అని వారికి సరైన గ్రౌండ్, అకాంబినేషన్ లేదన్నారు. కెవెన్ , లక్ష్యం వంటి ఇన్‌స్టిట్యూట్‌లు అంబేద్కర్ స్టేడియాన్ని అడ్డాగా చేర్చుకొని నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇకనైనా అనుమతి లేని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. లేనదంటే నేరుగా ఇన్‌స్టిట్యూట్‌లు ముందు నిరుద్యోగులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేందర్, అమరేందర్ రెడ్డి, మహేష్ , అనిల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

**బాధిత కుటుంబానికీ రూ.1,44,000 అందజేత**

**ప్రజానావ, ఇల్లంతకుంట :**

ఇల్లంతకుంట మండలం కంది కట్కూర్ గ్రామంలోని చిన్ననాటి నుండి తమ తో ఆడుతూ పాడుతూ చదువుకొని జీవితంలో స్థిరపడిన కొన్ని సంవత్సరాలకే తమ చిన్న నాటి మిత్రుడు తమ మధ్య లేరన్న వార్త ఆ మిత్రులను కలిచి వేసింది. వివరాల్లోకి కందికట్కూర్ గ్రామానికి చెందిన సావనపల్లి స్వామి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి 2008 బ్యాచ్ లో చదువుకున్నారు. స్వామి వివాహమై ఇద్దరు ఆడపిల్లలు కాగా, గత కొంతకాలంగా స్వామి కిడ్నీ సంబంధిత వ్యాధితో పోరాడి మృతిచెందారు. స్వామి మరణ వార్త స్నేహితులను కలిచి వేయగా తమ చిన్ననాటి మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని భావించినా మిత్రులు ఆర్థిక సహాయం అందించి మొత్తంగా 1,44,000 రూపాయలు జమచేసి, ఇద్దరు పిల్లల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో 1,20,000 వేల రూపాయలు జమ చేశారు. మిగిలిన 20 వేల రూపాయలు మరియు నిత్యావసర వస్తువులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తమ్మిడి అనిల్, మొదుంపల్లి శ్రావణ్, పారం విష్ణు,యాదగిరి,మారుతి,పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్

**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట:**

ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొద్ది రోజుల్లోనే వార్షిక పరీక్షలు రానున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇష్టంతో, కష్టపడి చదివి, ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వార్షిక పరీక్షలు సమీపిస్తుండడంతో దానికి అనుగుణంగా అధ్యాపకులు కూడా ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అధ్యాపకులను ఆదేశించారు. అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించాలని , జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవాలని దానికి అనుగుణంగా అధ్యాపకులు కృషి చేయాలని ఆదేశించారు. ఈ




కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ, ఉపన్యాసకులు, వాసరవేణి పరశురాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, నీరటి విష్ణు ప్రసాద్, రామంచి గీత, చిలుక ప్రవళిక, కొడిముంజ సాగర్, బోధనేతర సిబ్బంది వి. విమల్ కుమార్, షాహిన సుల్తానా పాల్గొన్నారు.

# వీధి దీపాలు వెలగక అంధకారంలో కరీంనగర్

**పట్టించుకోని మేయర్, మున్సిపల్ కమిషనర్**
**సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**ప్రజానావ, కరీంనగర్:**

నగరంలోగత రెండు నెలలకు పైగా వీధి దీపాలు వెలగక హనుమాన్ నగర్ బైపాస్ రోడ్డు అంధకారంలోకి వెళ్లిందని మరమ్మత్తులు చేపట్టడంలో మేయర్,కమిషనర్,మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం చెందా రని పైడిపల్లి రాజు విమర్శించారు.ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న స్వశక్తి కాలేజ్ నుండి కోతి రాంపూర్ వెళ్లే బైపాస్ రోడ్ లో హనుమాన్ నగర్ వసంత వాలి స్కూల్ చౌరస్తాదగ్గర నుండి మెయిన్ రోడ్డు వరకు గత రెండు నెలలకు పైగా వీధి దీపాలు వెలగడం లేదని వీధి దీపాలు వెలగని కారణంగా చీకటి ఉండడంతో ప్రతిరోజు ఏదో ఒక దగ్గర యాక్సిడెంట్ జరుగుతుందని దీంతో పాదాచారులు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సాయంకాలం అయితే చిమ్మ చీకటి



వేస్తుందని చీకట్లో రోడ్డుపై కాలనీవాసులు, వాహనదారులు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. గత ఆరు నెలల క్రితం వరకు వీధి దీపాలు రాకుంటే 24 గంటల్లో మరమ్మత్తులు చేసిన అధికారులు ఇప్పుడు ఎందుకు చేపించడం లేదని మొద్దు నిద్ర వీడి మరమ్మతులు చేయించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత సంవత్సరంక్రితం వీధి దీపాలనిర్వహణ, మరమ్మత్తులు ప్రైవేట్ సంస్థ( ఈఈఎస్ఎల్ ) కు అధికారులు అప్పగించారని కొన్ని నెలలుగా అరకొర సామాగ్రి పంపిణీ చేసిన సంస్థ ప్రస్తుతం అది కూడా చేయడం లేదని ఇదేంటని అడిగితే మాకు మున్సిపల్ నుండి రావాల్సిన బకాయి పద్దబిల్లులు చెల్లించడం లేదని సంస్థ చేతులెత్తేయడం దుర్మార్గం అని రెండేళ్ల వరకు నిర్వహణ చూసుకోవలసిన సంస్థ మరమ్మత్తులు చేయడం లేదని అన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని ఆ యొక్క సంస్థ యజమాన్యంతో మాట్లాడి నగరంలో వీధి దీపాలు సరిగా వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

# మాస్టర్ ట్రైయినర్లకు శిక్షణ పూర్తి




**ప్రజానావ, సిరిసిల్ల:**

సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో భాగంగా సర్వే పూర్తయిన కుటుంబాల యొక్క సమాచారాన్ని కంప్యూటర్ ఆన్లైన్ సాఫ్ట్వేర్ లో నమోదు చేసేందుకుమాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి చేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని 28 మంది మాస్టర్ ట్రైనర్లకు సర్వేలో సేకరించిన డాటా ఆన్లైన్ లో నమోదు చేసే విధానం పైశనివారం అదనపు కలెక్టర్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి మండలానికి ఇద్దరు అలాగే ప్రతి మున్సిపాలిటీకి నలుగురు చొప్పున మొత్తం 28 మంది మాస్టర్ ట్రెయినీలకు రాజన్న సిరిసిల్ల కేంద్రంలో శిక్షణ పూర్తి చేశామని వివరించారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు మండల కేంద్రాలు, జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో ఎంపిక చేసిన 480 మంది ఆపరేటర్లకు సర్వేలో భాగంగా సేకరించిన అంశాల డాటా ఎంట్రీ పై శిక్షణ ఇచ్చారని తెలిపారు.శిక్షణ పొందిన ఆపరేటర్లు డాటా ఎంట్రీ శనివారం నుంచి జిల్లాలో ప్రారంభించారని వెల్లడించారు.

# గంజాయి విక్రేత అరెస్టు, రిమాండ్

**ప్రజానావ, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలంలో గంజాయి విక్రేతను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ పేర్కొన్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బెజ్జంకి మండలం గుండారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఆల్ఫహాద్ (24) ఓ చికెన్ సెంటర్‌లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడిన ఆల్ఫహాద్ వచ్చిన డబ్బులతో గంజాయి తాగడంతో పాటు మిగిలిన దానిని తెలిసిన వారికి విక్రయించేవాడు. ఈ క్రమంలో శనివారం గంజాయి విక్రయించేందుకు వెళ్తుండగా ముస్కానిపేట వద్ద అదుపులోకి తీసుకొని, 110 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వెంటనే ఆల్ఫహాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ మేరకు సీఐ మొగిలి మాట్లాడుతూ గంజాయి తాగినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా గంజాయికి సంబంధించిన సమాచారం తెలపాలనుకుంటే డయల్100 లేదా టాస్క్‌ఫోర్స్ సీఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించాలని సూచించారు.

# బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**గంభీరావుపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**ప్రజానావ, గంభీరావుపేట:**

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. శనివారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో రూ.23 కోట్ల కేంద్ర నిధులతో అభివృద్ధి పనులను శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా లింగన్నపేట నుంచి కోరుట్లపేట వరకు నిర్మించిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అలాగే గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేటకు వెళ్లే దారిలో రూ.8.30 కోట్ల కేంద్ర నిధులతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని కేంద్ర మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గంభీరావుపేటలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. గతంలో గంభీరావుపేట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు లింగన్నపేట నుంచి కోరుట్లపేట వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డును నిర్మించామన్నారు. గంభీరావుపేట నుంచి మల్లారెడ్డిపేట వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతనంగా బ్రిడ్జిని నిర్మించి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతంలోనూ



కేంద్ర ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో నిధులిచ్చిందన్నారు. అయితే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సొమ్ముగా ప్రచారం చేసుకుందని విమర్శించారు. రాజకీయ వైషమ్యాలతో గత ప్రభుత్వం కుట్రలు చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందన్నారు. రాజకీయ వైషమ్యాలు సృష్టించి అభివృద్ధి జరగకుండా చేస్తోందన్నారు. అనవసర రాద్ధాంతాలు చేస్తూ కేంద్రంతో వైరం పెట్టుకుంటోందన్నారు. పేరు ప్రఖ్యాతుల కోసం మొండి పట్టుకుపోయి షో పొలిటిక్స్ చేస్తోందని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. మితిమీరి విమర్శలు చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం ఏ మాత్రం మంచి పద్ధతి కాదని, గతంలో కేసీఆర్ తెలంగాణ డబ్బును పంజాబ్, కర్నాటక రాష్ట్రాల్లో ఖర్చు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసిందన్నారు. ఇక్కడ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మొండిచేయి చూపిందన్నారు. మహారాష్ట్ర ప్రజలు వాస్తవాలు గమనించి, కాంగ్రెస్ ను ఓడించి బీజేపీకి పట్టం కట్టారని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపీ, మండల అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు దేవేందర్ యాదవ్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, దేవసాని కృష్ణ, పత్తి స్వామి రాజ్, ప్రసాద్ రెడ్డి, లక్ష్మి యాదవ్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్

**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ నియోజకవర్గంలో శనివారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లిలో సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన వెంట బీజేపీ అర్బన్ మండల అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఆలయ నిర్మాణానికి వొడ్నాల యగ్నేష్ విరాళం అందజేత

**ప్రజానావ , గంగాధర:**

గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలోని పోచమ్మ (శీతల దేవి) ఆలయ నిర్మాణానికి చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు వొడ్నాల యగ్నేష్ రూ.20వేలను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మోతె నరసింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దం నగేష్, విజయేందర్, దోమకొండ మహేష్,కిషన్, పిట్టల మల్లేశం, ఒడ్నాల వంశీ, కముటం శ్రీనివాస్, ఆముదాల రోహిత్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## డ్రంకెన్ డ్రైవ్ కేసు లో 10 మందికి శిక్ష

**మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు**
**వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ**

**ప్రజానావ, వేములవాడ:**

మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన 10 మందికి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వేములవాడ కోర్టు శిక్ష విధించింది. 10 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా, మిగతా ఏడుగురికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు జరిమానా విధించినట్లు రూరల్ ఎస్ఐ మారుతీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదని, అది మీకు.. ఎదుటి వారికి ప్రమాదం అన్నారు. మీకు ప్రమాదం జరిగితే అది మీ కుటుంబానికి తీరని లోటన్నారు. జరిమానాలు తాత్కాలికం అని, మీలో మంచి ప్రవర్తన, మార్పు కోసమేనని తెలిపారు.



## ఘనంగా సత్యసాయి 99వ జన్మదిన వేడుకలు

**ప్రజానావ, బెజ్జంకి:**

బెజ్జంకి మండల కేంద్రంలోని సత్యసాయి గురుకుల పాఠశాలలోని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో పుర వీధుల గుండా శోభ యాత్ర నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.చాలా సంవత్సరాల క్రితమే సత్యసాయిబాబా విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని ,లక్షల మంది పేదలకు ఉచిత వైద్యం అందించారన్నారు.సత్యసాయి స్ఫూర్తితో సమాజసేవకు అంకితమవ్వాలని సేవా సమితి సభ్యులు సూచించారు.







## శ్రీ చైతన్య కళాశాలలో ముగిసిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

**ప్రజానావ, తిమ్మాపూర్ :**

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో 63వ జాతీయ ఫార్మసీ ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు వివిధ వంటకాలతో జరిపిన ఫుడ్ ఫెస్ట్ అందరినీ ఆకట్టుకుంది. ఆయా రాష్ట్రాల వేషధారణ దేశ ఔన్నత్యాన్ని చాటేలా ఉందని కళాశాల డైరెక్టర్ కే.నరేందర్ రెడ్డి అన్నారు. అనంతరం ప్రతిభా చూపిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ ఏ. రామనరసింహా రెడ్డి మాట్లాడుతూ నూతన ప్రతిభా పాటవాలను వెలికి తీసే విధంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ వారోత్సవల్లో భాగంగా కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ రమేశ్ రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు పి.అప్పారావు, (హెచ్ఓడీ)లు మీడియా ఇన్చార్జి రమేశ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారిద్దాం





**ప్రజానావ, సిరిసిల్ల :**

పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన విద్యార్థులు ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేశారు. ఫ్లాష్ మాబ్ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. బయటకు వెళ్లిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపే వారంతా హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. అతి వేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటివి చేయవద్దన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని, ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, సిబ్బంది ఉన్నారు.

## తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజానావ, తంగళ్లపల్లి:**



సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను శనివారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, స్టేషన్ పరిధిలో నమోద వుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదుల్లో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలన్నారు. బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజు తనిఖీ చేయాలని, సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకమై చట్టాల మీద, డయల్ 100, షీటీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అంతా సమష్టిగా కృషి చేయాలని.. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం తోనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయన్నారు. ఎస్పీ వెంట సీఐ మొగిలి, ఎస్ఐ రామ్మోహన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాజన్నను దర్శించుకున్న హంపి పీఠాధిపతి

**ప్రజానావ, వేములవాడ:**



వేములవాడ రాజన్నను హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆలయంలోకి ఆహ్వానించారు. కల్యాణ మండపంలో స్వామి వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పాదపూజ నిర్వహించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డి పాదపూజ చేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు.



## ఘనంగా వివాహ విందు వేడుక

**ప్రజానావ, బెజ్జంకి:**

బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామానికి చెందిన హైకోర్టు జస్టిస్ నచ్చరాజు వెంకట శ్రవణ్ కుమార్ ప్రథమ కుమార్తె మధురిమ, ప్రభాకర్ నరసింహాల వివాహం గత నెల 27న జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శనివారం వారి స్వగ్రామంలోని తమ నివాసంలో వివాహ విందును ఏర్పాటు చేశారు. ఈ విందులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, రెవెన్యూ డివిజనల్ అధికారి రామూర్తి, జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ప్రజానావ, వేములవాడ:**


వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం కాలభైరవాష్టమి, కార్తీక మాసం పురస్కరించుకొని భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలతో పాటు అనుబంధ ఆలయాల్లో సైతం భక్తులు ఉదయం నుంచే కోనేటిలో పుణ్యస్నానం ఆచరించి క్యూ ద్వారా స్వామివారిని దర్శించుకుంటున్నారు. అనంతరం భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.



## రాజన్న సేవలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

**ప్రజానావ, వేములవాడ:**

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా నియమితులైన నూతన పాలకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు శనివారం శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో జనార్ధన్ రావు

**ప్రజానావ, గంగాధర:**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూర్గుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున మధ్యాహ్న భోజనం తిన్న, ముగ్గురు విద్యార్థులు వాంతులు చేసుకోగా, 20 మంది కడుపునొప్పితో బాధపడ్డారు. ఈ విషయం వివిధ వార్తాపత్రికల్లో రాగా డీఈవో జనార్దన్ రావు శనివారం పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. డీఈవో వెంట సివిల్ సప్లై మేనేజర్ రజినీకాంత్, క్వాలిటీ కంట్రోల్ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, శుక్రవారం రోజున వండిన బియ్యాన్ని పరిశీలించి అనంతరం బియ్యాన్ని వండించి విద్యార్థులతో పాటుగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేశారు. కొత్త బియ్యం కావడం, అన్నం మెత్తగా అవడంతోనే విద్యార్థులకు అలా జరిగిందని, బియ్యంలో ఎలాంటి సమస్య లేదని అధికారులు వివరించారు. శనివారం విద్యార్థులందరూ పాఠశాలకు హాజరయ్యారని, విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి ప్రమాదం లేదని, ఇక నుంచి అలా జరగకుండా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మల్లికార్జున్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతా రాణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



## స్త్రీలలో వచ్చే వ్యాధులపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన





**ప్రజానావ, తిమ్మాపూర్:**

తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ మోడల్ స్కూల్లో విద్యార్థినులకు స్త్రీలలో తరుచూ వచ్చే వ్యాధులు పీసీఓడీ, పీఓసీఎస్తో పాటు రుతుక్రమ సమస్యలపై ఫార్మాడీ విద్యార్థులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పీసీఓడీ రావడానికి గల కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు.. నివారణ చర్యల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే విద్యార్థులకు వివిధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించే విధంగా మోడల్స్ ని రూపొందించి వివరంగా తెలియజేశారు. రెగ్యులేటరీ అఫైర్స్, ఉద్యోగ అవకాశాల అంశంపై సందసాయి కుమార్, ఆదేపు ఓవర్సీస్ ప్రసంగించారు. ఇందులో విద్యార్థులు చురుగ్గా పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్రెడిషనల్డే నిర్వహించారు. ఇందులో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయ వస్త్ర ధారణ, పండుగలు, ఆహారపు అలవాట్లను ప్రతిబింబించేలా ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులకు ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి జీ. శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డీ. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రేఖ, సాగర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండో రోజు మనదే..

**చెలరేగిన యశస్వి, రాహుల్, పట్టుబిగించిన టీమిండియా ఆస్ట్రేలియాతో తొలి టెస్టు**



**పెర్త్:** ఆస్ట్రేలియాతో పెర్త్ వేదికగా జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో టీమిండియా పైచేయి సాధించింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 104 పరుగులకు ఆలౌటైంది. తర్వాత రెండో ఇన్నింగ్స్ చేపట్టిన టీమిండియా శనివారం ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. దీంతో భారత్ ఓవరాల్ ఆధిక్యం 218 పరుగులకు చేరింది. తొలి ఇన్నింగ్స్‌లో సున్నాకే పెవిలియన్ చేరిన భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత బ్యాటింగ్‌తో అలరించాడు. అతనికి మరో ఓపెనర్ కెఎల్ రాహుల్ అండగా నిలిచాడు. ఇద్దరు కుదురుగా ఆడుతూ ముందుకు సాగారు. భారీ షాట్ల జోలికి వెళ్లకుండా సమన్వయంతో బ్యాటింగ్ చేశారు. ఈ జోడీని విడగొట్టేందుకు ఆతిథ్య జట్టు బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. యశస్వి కాస్త దూకుడుగా ఆడగా రాహుల్ డిఫెన్స్‌కే పరిమితమయ్యాడు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బ్యాటింగ్ చేస్తూ ఇన్నింగ్స్‌ను కుదుటపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేసినా వికెట్ తీయడంలో మాత్రం విఫలమయ్యారు. స్టార్క్, హాజిల్‌వుడ్, కమిన్స్, లియాన్ వంటి అగ్రశ్రేణి బౌలర్లు ఉన్నా ఆస్ట్రేలియాకు ఫలితం లేకుండా పోయింది. రాహుల్, యశస్విలు అద్భుత బ్యాటింగ్‌తో భారత్‌ను సురక్షిత స్థితికి చేర్చారు. యశస్వి తన మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ ఇన్నింగ్స్‌ను పటిష్టపరిచేందుకు ప్రయత్నించాడు. అతనికి రాహుల్ పూర్తి సహకారం అందించారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇద్దరు తొలి వికెట్‌కు అభేద్యంగా 172 పరుగులు జోడించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన యశస్వి 193 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 90 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. రాహుల్ 153 బంతుల్లో 4 ఫోర్లతో 62 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

**కొద్ది సేపట్లోనే..**

అంతకుముందు 67/7 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ చేపట్టిన ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడంలో భారత బౌలర్లు సఫలమయ్యారు. ఓవర్‌నైట్ బ్యాటర్ అలెక్స్ కారె కిందటి స్కోరు మరో రెండు పరుగులు మాత్రమే జోడించి ఔటయ్యాడు. అతన్ని కెప్టెన్ బుమ్రా వెనక్కి పంపాడు. నాథన్ లియాన్ ఐదు పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. హాజిల్‌వుడ్ 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరోవైపు సమన్వయంతో బ్యాటింగ్ చేసిన మిచెల్ స్టార్క్ 112 బంతుల్లో రెండు ఫోర్లతో 26 పరుగులు చేసి చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. దీంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 104 పరుగుల వద్ద ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా 30 పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు తీశాడు. హర్షిత్ రాణాకు మూడు, సిరాజ్‌కు రెండు వికెట్లు లభించాయి. కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకు ఆలౌటైంది



## జైస్వాల్ నయా రికార్డు

**పెర్త్:** టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టు క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ తొలి టెస్టులో యశస్వి ఈ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్‌గా యశస్వి నిలిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లియన్ బౌలింగ్‌లో సిక్సర్ బాది యశస్వి ఈ రికార్డు సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో గతంలో మెక్‌కల్లమ్ (న్యూజిలాండ్) పేరిట ఉన్న 33 సిక్సర్ల రికార్డును యశస్వి బద్దలు కొట్టాడు. యశస్వి ఇప్పటి వరకు 34 సిక్సర్లు బాది నయా చరిత్ర సృష్టించాడు.

**ఐపిఎల్ మెగా వేలానికి సర్వం సిద్ధం**

జెడ్డా: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) టి20 సీజన్ 2025 మెగా వేలానికి రంగం సిద్ధమైంది. సౌదీ అరేబియాలో జెడ్డా నగరం వేదికగా ఆది, సోమ వారాల్లో ఈ మెగా వేలం పాట జరుగనుంది. ఇందులో 577 మంది క్రికెటర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. దీని కోసం 204 స్లాబ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ వేలంలో రైట్ టు మ్యాచ్ పునరాగమనం జరిగింది. ఆయా ఫ్రాంచైజీలు తమ డ్రీమ్ స్క్వాడ్‌ల కోసం బరిలో దిగుతున్నాయి. ఈసారి రెండు కోట్ల రూపాయల రిజర్వ్ ధర కలిగిన క్రికెటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. భారత్‌కు చెందిన రిషబ్ పంత్, రాహుల్, అశ్విన్, ఇషాన్ కిషన్ తదితరులు బరిలో నిలిచారు. విదేశాలకు చెందిన స్టార్ క్రికెటర్లు కూడా వేలంలో పాల్గొంటున్నారు. ఈ మెగ వేలం కోసం బిసిసిఐ భారీ ఏర్పాట్లు చేసింది.



## తలైవాస్‌పై యూపీ పైచేయి

**నోయిడా:** ప్రొ కబడ్డీ లీగ్ సీజన్11లో యూపీ యోధాస్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌ను 4024తో ఓడించింది. ఈ పోరులో ఆరంభం నుంచి రెండు జట్లూ నువ్వా నేనా అన్నట్లు ఆడాయి. విరామ సమయానికి యూపీతలైవాస్ 1313తో సమానంగా నిలిచాయి. కానీ బ్రేక్ తర్వాత పుంజుకున్న యూపీ విజయాన్ని సొంతం చేసుకుంది. భవాని రాజ్‌పుత్ (10) విజయంలో కీలకమయ్యాడు. గత మూడు మ్యాచ్‌ల్లో యూపీకి ఇది రెండో విజయం. ఒక మ్యాచ్ టై అయింది. మరో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ 3521తో జైపూర్ పింక్ పాంథర్స్ ఆట కట్టించింది. తొలి అర్ధభాగం ముగిసేసరికి 197తో తిరుగులేని ఆధిక్యాన్ని కనబరిచిన ఢిల్లీ.. బ్రేక్ తర్వాతా తగ్గలేదు. అషు మలిక్ (9) జట్టును విజయపథంలో నడిపించాడు.

## ప్రాణాలు కాపాడిన కుర్రాళ్లకు రిషభ్ పంత్ ఏమిచ్చాడంటే?



**న్యూఢిల్లీ:** టీమ్‌ఇండియా యువ ఆటగాడు రిషభ్ పంత్ 2022 డిసెంబరు చివర్లో రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. అప్పుడు పంత్‌కు రజత్ కుమార్, నిషు కుమార్ అనే ఇద్దరు సాయపడ్డారు. తన ప్రాణాలు కాపాడటంలో సహకరించిన ఈ కుర్రాళ్లకు పంత్ చెరో స్కూటీని బహుమతిగా అందించాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ బ్రాడ్‌కాస్టర్ పంత్ యాక్సిడెంట్, రీ ఎంట్రీపై స్పెషల్ వీడియో చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వీడియోలో ఆ యువకులిద్దరూ పంత్ గిఫ్ట్‌గా ఇచ్చిన స్కూటీలు నడుపుతూ కనిపించారు. ఆ ద్విచక్రవాహనాలపై 'రిషభ్ పంత్' అని పేరు ఉంది. అయితే, ఇన్నాళ్లు ఈ విషయం ఎవరికీ తెలియదు. పంత్ కూడా తన లైఫ్‌ని సేవ్ చేసిన యువకులకు స్కూటీలు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఎక్కడా చెప్పలేదు.

పంత్ కారులో ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వెళ్తుండగా రూర్కీ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఘటన జరిగిన సమయంలో పంతే కారును నడిపాడు. ప్రమాదం జరిగినప్పుడు మొదటగా స్పందించింది రజత్ కుమార్, నిషు కుమార్ అనే యువకులే. వీరు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించారు. రిషభ్‌కు సరైన సమయంలో ట్రీట్‌మెంట్ ప్రారంభమైంది. అంతేకాదు ఈ యువకులు పంత్ కారు కాలిపోతున్న సమయంలో అందులోని వస్తువులు, నగదును బయటకు తీశారు. అలా ప్రమాద సమయంలో కారులో నుంచి తీసిన రూ.4వేలను పోలీసులకు నిజాయతీగా అందించి ప్రశంసలు అందుకున్నారు.

## ఐపీఎల్.. మార్చి 14 నుంచి మే 25 వరకు

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది ఐపీఎల్ షెడ్యూల్‌ను బీసీసీఐ ఖరారు చేసింది. మార్చి 14 నుంచి మే 25 వరకు 2025 ఐపీఎల్ నిర్వహించనున్నట్లు ఫ్రాంచైజీలకు బీసీసీఐ సమాచారం అందించింది. 2026, 2027 సీజన్‌లలో కూడా ఇదే తరహా షెడ్యూల్ అనుసరించనున్నట్లు ఫ్రాంచైజీలకు తెలియజేసింది. ఆదివారం జెడ్డా వేదికగా ప్రారంభంకానున్న ఆటగాళ్ల మెగా వేలం నేపథ్యంలో ఫ్రాంచైజీల ప్రణాళికల కోసం షెడ్యూల్ వివరాలు పంచుకున్నట్లు బీసీసీఐ పేర్కొంది. ఫ్రాంచైజీలకు బోర్డు అందించిన సమాచారం ప్రకారం మార్చి 15 మే 31 వరకు 2026 సీజన్.. మార్చి 14 మే 30 వరకు 2027 సీజన్‌ను నిర్వహించనుంది. మూడు సీజన్‌ల ఫైనల్స్ ఆదివారమే జరుగుతాయి. మరోవైపు ఆటగాళ్ల వేలం జాబితాలో ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్, భారత్‌లో జన్మించి యూఎస్‌ఏకు వలస వెళ్లిన అమెరికన్ బౌలర్ సౌరభ్ నేత్రవాల్కర్, ముంబయి వికెట్ కీపర్ హార్దిక్ తామోర్‌లను కూడా చేర్చింది.



## సయ్యద్ ముస్తాక్ ట్రోఫీలో సెంచరీ..
## టీ20ల్లో తొలి బ్యాటర్‌గా తిలక్ వర్మ రికార్డు

**హైదరాబాద్:** టీ20ల్లో తిలక్ వర్మ అదరగొట్టేస్తున్నాడు. ఇటీవలే దక్షిణాఫ్రికాపై రెండు సెంచరీలు బాదిన అతడు.. మరో శతకం చేశాడు. అయితే ఇది దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ ట్రోఫీ కావడం గమనార్హం. దీంతో టీ20ల్లో వరుసగా మూడు సెంచరీలు సాధించిన తొలి బ్యాటర్‌గా తిలక్ రికార్డు సృష్టించాడు. హైదరాబాద్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన తిలక్ ప్రత్యర్థి జట్టు మేఘాలయపై 67 బంతుల్లోనే 151 (14 ఫోర్లు, 10 సిక్స్‌లు) పరుగులు సాధించాడు. ఈ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరర్ శ్రేయస్ అయ్యర్ (147)ను తిలక్ అధిగమించాడు. టీ20ల్లో 150+ స్కోరు చేసిన తొలి భారత బ్యాటర్‌గానూ నిలిచాడు. తిలక్ వర్మ రాణించడంతో హైదరాబాద్ 248/4 స్కోరు చేసింది. తిలక్ కాకుండా ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (55) హాఫ్ సెంచరీ సాధించాడు. రాహుల్ బుద్ధి (30) ఫర్వాలేదనిపించాడు. అనంతరం లక్ష్య ఛేదనలో మేఘాలయ 69 పరుగులకే కుప్పకూలింది. అనికేత్ రెడ్డి (4/11), తన్మయ్ త్యాగరాజన్ (3/15) దెబ్బకు కుదేలైంది. దీంతో హైదరాబాద్ 179 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

## ఆ రియాక్షన్ సూపర్.. అందుకే బుమ్రా స్పెషల్: ఆడమ్ గిల్‌క్రిస్ట్



**పెర్త్:** ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో విరాట్ కోహ్లీ చేతిలోకి వచ్చిన క్యాచ్‌ను చేజార్చాడు. కానీ, కెప్టెన్ కమ్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఏమాత్రం అసహనం వ్యక్తం చేయలేదు. లబుషేన్ వంటి డేంజరస్ బ్యాటర్‌ను ఔట్ చేసే అవకాశం మిస్ అయినందుకు మరొకరైతే పెద్ద రాద్ధాంతమే చేసేవారు. కానీ, బుమ్రా మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడకుండా తన బౌలింగ్‌కు వెళ్లిపోయాడు. అదే నిబద్ధతతో ఐదు వికెట్ల ప్రదర్శన చేసి ఆసీస్‌ను దెబ్బకొట్టాడు. ఈక్రమంలో అతడి బౌలింగ్‌తోపాటు కెప్టెన్సీపై ఆసీస్ మాజీ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ సంభ్రమాశ్చర్యానికి గురయ్యాడు. అతడు ప్రవర్తించిన తీరు తనను ఎంతో మెప్పించిందంటూ ప్రశంసల వర్షం కురిపించాడు. తొలి పది ఓవర్లలోనే ప్రత్యర్థిని కట్టడి చేసి తన జట్టును లీడ్‌లోకి తీసుకొవచ్చేందుకు ప్రయత్నిస్తాడని ఈసందర్భంగా గిల్‌క్రిస్ట్ తెలిపాడు.

''బౌలరే కెప్టెన్. అతడు వేస్తున్న స్పెల్. అప్పటికే వికెట్ తీసిన ఉత్సాహంలో ఉన్నాడు. కీలక బ్యాటర్‌ను (లబుషేన్) ఔట్ చేసే అవకాశం వచ్చింది. స్లిప్‌లో విరాట్ కోహ్లీ మంచి క్యాచర్. కానీ, అతడి చేతి నుంచి బంతి చేజారింది. ఆ సమయంలోనూ బుమ్రా రియాక్షన్ అద్భుతం. చిరునవ్వుతోనే ముందుకుసాగాడు. అదెలా ఉందంటే.. 'ఫర్వాలేదు. మరొక బంతితో ఔట్ చేస్తాలే' అన్నట్లుగా ఉంది. జట్టులోని ప్రతిఒక్కరూ అతడిలా పాజిటివ్ దృక్పథంతో ఉండటం బాగుంది. బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి ఎంతటి బ్యాటరైనా బిక్కమొహం వేయాల్సిందే. ఏ క్షణంలోనూ పట్టు వదిలే ప్రసక్తే లేదన్నట్లుగా అతడి ప్రదర్శన ఆ స్థాయిలో ఉంది. వికెట్ కొద్దిలో చేజారినప్పటికీ అతడి బౌలింగ్ యాక్షన్, స్టైల్, టెక్నిక్స్‌లో ఎలాంటి మార్పులు లేవు. ఆ విషయంలో బుమ్రా బాగా నచ్చాడు. కేవలం బౌలర్‌గానే కాకుండా సారథ్యంలోనూ తన ప్రత్యేకతను బుమ్రా ప్రదర్శిస్తున్నాడు'' అని ఆడమ్ గిల్‌క్రిస్ట్ వెల్లడించాడు.

**టెస్టు క్రికెటర్‌గా నితీశ్‌పై..**

''నితీశ్ రెడ్డిని చూస్తుంటే ముచ్చటేస్తోంది. మంచి టెస్టు క్రికెటర్ కనిపిస్తున్నాడు. రిషభ్ పంత్‌తో కలిసి నిలకడగా మంచి భాగస్వామ్యం నిర్మించాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ నాథన్ లైయన్ బౌలింగ్‌లో నాణ్యమైన షాట్లు కొట్టాడు. చాలా మంది అతడు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నలు సంధించారు. కానీ, తన ఆటతీరుతో నితీశ్ వారందరినీ మెప్పించాడు. ఇక రిషభ్ పంత్ గురించి ఎంత చెప్పినా తక్కువే. మిడిలార్డర్‌లో ఎలాంటి వికెట్‌పైనైనా చెలరేగుతాడు. అతడి ఆటను చూడటం నాకెంతో ఇష్టం'' అని గిల్లీ వ్యాఖ్యానించాడు.



# కొబ్బరి నీళ్లతో ఇన్ని లాభాలా!

ప్రకృతి సిద్ధంగా ఏర్పడే కొబ్బరి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదన్న విషయం మనందరికీ తెలిసిందే. వైద్యులు సైతం పలు సందర్భాల్లో కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తూ ఉంటారు. కొబ్బరి నీళ్లు దప్పికను తీర్చడంతో పాటు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. అయితే ఈ కొబ్బరి నీళ్ల గురించి మీకు తెలియని కొన్ని నిజాలు, ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

కొబ్బరి నీళ్లలో సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. వీరి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. ముఖ్యంగా వేసవి కాలంలో కొబ్బరి నీళ్లు ఎంతగానో ఉపయోగపడతాయి. వ్యాయామం తరువాత కూడా వీటిని తీసుకుంటే డీహైడ్రేషన్ ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. అలాగే కొబ్బరి నీళ్లు తాగడం వల్ల.. శరీరం తేమగా ఉంచుతుంది. కొబ్బరి నీళ్లు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడం మాత్రమే కాకుండా.. ఇందులో జీర్ణక్రియను మెరుగుపరిచే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణక్రియ సాఫీగా జరిగేందుకు సహాయపడతాయి. అలాగే మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలను దూరం చేస్తాయి.

**గుండెకు మంచి చేస్తుంది**

కొబ్బరి నీళ్లలో లారిక్ యాసిడ్ అనే మూలకం ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది. ఈ యాసిడ్ హై బీపీ, హార్ట్ స్ట్రోక్స్, హార్ట్ ప్రాబ్లమ్స్ నుంచి రక్షిస్తుంది. అలాగే రక్తప్రసరణ చక్కగా జరిగేందుకు దోహదపడుతుంది. తరుచుగా కొబ్బరి నీళ్లను తాగడం ద్వారా.. గుండెకు సంబంధించిన సమస్యలన్నీ క్రమక్రమంగా దూరం చేసుకోవచ్చు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది**

కొబ్బరి నీళ్లలో అనేక పోషక విలువలతో పాటు.. యాంటీ యాక్సిడెంట్స్ కూడా పుష్కలంగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి తగిన రోగ నిరోధక శక్తిని అందిస్తాయి. అలాగే ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. వైరల్ వ్యాధుల బారిన పడకుండా.. మన శరీరాన్ని కావాల్సిన శక్తిని అందిస్తాయి.

**మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి**

చాలా మంది కిడ్నీలో రాళ్లతో ఇబ్బంది పడుతూ ఉంటారు. అలాంటి వారికి కొబ్బరి నీళ్లు ఒక వరమనే చెప్పుకోవాలి. కొబ్బరి నీళ్లు మూత్రపిండాలు నిర్వీషీకరణ చేస్తాయి. దీని కారణంగా మూత్ర పిండాల్లోని రాళ్లను తొలగించుకునే అవకాశముంటుంది. ఎవరైతే కిడ్నీలో రాళ్లతో అధికంగా ఇబ్బంది పడుతున్నారో, వారు తరచూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల మంచి ఫలితాలను పొందొచ్చు.

ఓ వైపు దేవీ నవరాత్రి ఉత్సవాలు, మరోవైపు బతుకమ్మ సంబురాలు యువతులు, గృహిణులు అందంగా అలంకరించుకుంటూ ఉంటున్నారు. అయితే అందరిలో ప్రత్యేకంగా కనిపించాలంటే మనం ఎలా రెడీ అవ్వాలి. అన్నది ఈ కథనంలో తెలుసుకుందాం.. చాలా మంది బ్యూటీ పార్లర్లకు వెళ్లి రకరకాల ఫేసియల్ చేయించుకుంటూ ఉంటారు. అయితే ప్రతి ఒక్కరికీ తగిన బడ్జెట్, సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారు ఇంట్లో దొరికే వస్తువులతోనే మంచిగా ఫేసియల్ చేసుకోవచ్చు.

**చర్మం శుభ్రపరుచుకోండి..**

ఇంట్లోనే ఫేసియల్ చేసుకోవడానికి ముందుగా మీ చర్మాన్ని నీటిగా శుభ్రం చేసుకోవాలి. అందుకోసం రెండు టేబుల్ స్పూన్ పాలు తీసుకొని అందులో చిటికెడు ఉప్పుని కలపాలి. తరువాత కాటన్ తీసుకొని.. ముందుగా కలిపి పెట్టుకున్న పాల మిశ్రమాన్ని ముఖాన్ని బాగా రుద్దాలి. తరువాత సున్నితంగా మసాజ్ చేయాలి. ఒక 10 నుంచి 15 నిమిషాల పాటు ముఖం మీదున్న పాలు ఆరిపోయాక.. సాధారణ నీటితో శుభ్రం చేసుకుంటే సరి. మీ ముఖం ఎలాంటి మురికి లేకుండా క్లీన్ అవుతుంది.

**ఎక్స్ ఫోలియేట్ చేయండి:**

ఇంట్లోనే ఫేసియల్ చేసుకోవాలంటే ముందు మీ చర్మాన్ని ఎక్స్ ఫోలియేట్ చేయడం చాలా ముఖ్యం. ఇలా చేయడానికి రెండు లేదా మూడు టేబుల్ స్పూన్ శనగ పిండిగిలో ఒక స్పూన్ తేనె పోసి.. బాగా కలుపుకొని, ఆ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకోవాలి. ఒక 10 నిమిషాల ఉంచి అది ఆరిపోయాక నీటితో ముఖాన్ని క్లీన్ చేసుకోవాలి. అంతే.. ఇది మీ చర్మం లోపల ఉన్న మురికిని క్లీన్ చేస్తుంది. తద్వారా మీ చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది.

**ముల్తానీ మట్టితో ఫేస్ ప్యాక్ వేసుకోవడం:**

చర్మం కాంతివంతంగా మారిపోవాలంటే ముల్తానీ మట్టి ఫేస్ ప్యాక్ ను మించింది ఏదీ లేదని చెప్పుకోవచ్చు. ఇందుకోసం ముల్తానీ మట్టిలో సరిపడా రోజ్ వాటర్, గ్లిజరిన్ కలిపి బాగా కలుపుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని ముఖానికి పెట్టుకొని, 15 నిమిషాలు ఆగి గోరు వెచ్చని నీటితో కడుక్కోవాలి. అంతే.. మీ ముఖం మిల మిలా మెరిసిపోతుంది.

**టోనర్ రాయండి**

ముల్తానీ మట్టితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కున్న తరువాత మీ ఫేస్ కు టోనర్ అప్లై చేయడం చాలా ముఖ్యం. అందుకోసం ఒక దోసకాయను ముక్కలు ముక్కలుగా చేసి, మిక్సీ పట్టాలి. అనంతరం దాని నుంచి వచ్చిన రసాన్ని ముఖానికి రాసుకొని, పది నిమిషాల పాటు ఆరిపోయాక.. సాధారణ నీటితో ముఖాన్ని క్లీన్ చేసుకుంటే సరిపోతుంది.



**మాయిశ్చరైజర్ వాడడం**

పైన చెప్పిన ఫేసియల్ పూర్తయ్యాక ముఖానికి మాయిశ్చరైజర్ రాసుకుంటే, ఇది ముఖానికి కావాల్సిన తేమను అందించడంతో పాటు, చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. ప్రతిరోజూ రాత్రి మాయిశ్చరైజర్ రాసుకొని, ఉదయాన్నే క్లీన్ చేసుకుంటే చర్మం కాంతివంతంగా మారడంతో పాటు మృదుగా తయారవుతుంది. ఈ విధంగా పండగ వేళ ఇంట్లోనే ఫేసియల్ చేసుకొని, ఎంచక్కా అందంగా కనిపించొచ్చు.

## బరువు తగ్గేందుకు సహాయపడతాయి



సాధారణంగా కొబ్బరి నీళ్లలో చాలా తక్కువ స్థాయిలో క్యాలరీలు ఉంటాయి. అలాగే జీర్ణక్రియ వేగంగా జరిగేందుకు కావాల్సిన ఎంజైమ్‌లు కూడా ఉంటాయి. దీని కారణంగా కొబ్బరి నీళ్లు తాగే వారు సులువుగా వేగంగా బరువు తగ్గుతారు. ఎవరైతే బరువు తగ్గాలని అనుకుంటున్నారో.. వారు కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా మార్పును గమనించవచ్చు. ప్రతిరోజు ఉదయం కొబ్బరినీళ్లు, తేనెను కలిపి తీసుకోవడం వల్ల కలిగే 8 ఆరోగ్య ప్రయోజనాలు !" ప్రతిరోజు ఉదయం కొబ్బరినీళ్లు, తేనెను కలిపి తీసుకోవడం వల్ల కలిగే 8 ఆరోగ్య ప్రయోజనాలు !"



# భాగస్వామితో అన్యోన్యంగా ఉండటం ఎలా?

పెళ్లికి ముందు ఎన్నో కలలు, ఎన్నో ఆశలతో దాంపత్య జీవితం ఊహించుకుంటారు. అయితే పెళ్లి తర్వాత చిన్న విషయానికే గొడవలు జరగడం.. చిటికిమాటికి అలగడం కామన్ అయిపోతూ ఉంటుంది. మరి భాగస్వామితో అన్యోన్యంగా ఉండటం ఎలా? గొడవలు జరగకుండా ఫ్రెండ్లీగా ఉంటూ వివాహ బంధాన్ని ఎలా సుఖమయం చేసుకోవాలి? ఈ కథనంలో తెలుసుకుందాం.. భార్యభర్తల మధ్య అనుకూలత, సహనం చాలా ముఖ్యమని నిపుణులు అంటున్నారు. భార్యాభర్తలిద్దరూ మంచిగా ఉంటేనే దాంపత్యం సాఫీగా, ఆరోగ్యంగా ఉంటుంది. చాలా మంది వైవాహిక జీవితానికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. భాగస్వామిని ఎంచుకోవడంలో చాలా జాగ్రత్తగా ఉంటారు.

**ఓపెన్ గా మాట్లాడుకోవాలి..**

భార్యాభర్తలు మధ్య ఏ సమస్య వచ్చినా ఓపెన్ గా మాట్లాడుకోవాలి. అలా కాకుండా మనసులో పెట్టుకుంటే ఇబ్బంది అయ్యే అవకాశం ఉంటుంది. చిన్న చిన్న పొరపాట్లు దీర్ఘకాలంలో మీ సంబంధాన్ని ప్రభావితం చేస్తాయి. ఫలితంగా సంబంధంలో అవాంతరాలు ఎదురవుతాయి. భార్యాభర్తల మధ్య ఏ సమస్య వచ్చినా వెంటనే ఓపెన్‌గా మాట్లాడాలి. అలాగే మీ భావాల గురించి నిజాయితీగా ఉండండి. అవతలివారు చెప్పేది ప్రశాంతంగా వినాలి. మీ భాగస్వామికి మీ నుండి ఏం అవసరమో, ఏం కోరుకుంటున్నారో అర్థం చేసుకోవడానికి సమయాన్ని వెచ్చించాలని నిపుణులు అంటున్నారు.

**అభిరుచులను గౌరవించండి**

భార్యాభర్తలు అయినంత మాత్రాన ఒకే రకమైన అభిరుచి కలిగిఉండాలని ఏమీ లేదు. అయితే ఇద్దరూ పరస్పరం తమ భాగస్వామి అభిరుచిని గౌరవించుకోవాలి. ఏదైనా తప్పు జరిగినప్పుడు సారీ చెప్పేందుకు భాగస్వామికి సారీ చెప్పేందుకు ఇగోలు అడ్డొస్తూ ఉంటాయి. అయితే అలా జరగకుండా ఉండాలంటే కచ్చితంగా సారీ చెప్పాలని నిపుణులు సూచిస్తున్నారు.






# హిట్టు జోడీ మరోసారి?

కథానాయకుడు సూర్యనాయిక త్రిషలది వెండితెరపై విజయవంతమైన జోడీ. వీళ్లిద్దరి నుంచి వచ్చిన 'మౌనం పేసియాదే', 'ఆరు' సినిమాలు ప్రేక్షకుల్ని అలరించాయి. ఇప్పడీ హిట్టు జోడీ దాదాపు రెండు దశాబ్దాల విరామం తర్వాత తిరిగి కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. సూర్య ప్రస్తుతం తన 45వ చిత్రం కోసం దర్శకుడు, నటుడు ఆర్.బాలాజీతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. దీన్ని డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఇద్దరు నాయికలకు అవకాశం ఉండగా.. ఓ పాత్ర కోసం త్రిషను ఖరారు చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ఇందులో ఆమెతో పాటు మరో నాయికగా రుక్మిణీ వసంత్ కనిపించనున్నట్లు ప్రచారం సాగుతోంది. కశ్మీరా పరదేశీ కీలక పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ముస్తాబు కానుంది. వచ్చే నెల నుంచి చిత్రీకరణ మొదలు కానుంది. ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తున్నారు.

## 'గేమ్ ఛేంజర్'.. అది నా విజన్ కాదు: కార్తిక్ సుబ్బరాజ్

తన కొత్త సినిమాలకు సంబంధించి దర్శకుడు కార్తిక్ సుబ్బరాజ్ కొన్ని వివరాలు తెలిపారు. గోవాలోని పణజీలో జరుగుతున్న భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగకు హాజరై మాట్లాడారు. సూర్య హీరోగా తాను రూపొందించిన 'సూర్య 44' (వర్కింగ్ టైటిల్) సినిమాని 2025లో వేసవిలో విడుదల చేస్తామని, టీజర్ ట్రైలర్, పాటలతో ప్రచారాన్ని మరికొన్ని రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. ప్రతిభావంతులైన భారతీయ నటుల్లో సూర్య ఒకరని కొనియాడారు. ఆయనతో సినిమా చేయడం ఆనందంగా ఉందన్నారు. యాక్షన్, ప్రేమకథతో రూపొందించిన సినిమా 'సూర్య 44'. పూజా హెగ్డే హీరోయిన్. దాదాపు ఐదు నెలల్లోనే చిత్రీకరణ పూర్తి చేశారు. ఇందులో సూర్య కొత్త లుక్‌తో కనిపించనున్నారు.

**అది శంకర్ విజన్..**

రామ్ చరణ్ హీరోగా రూపొందిన 'గేమ్ ఛేంజర్' సినిమా కథ Story)ను కార్తిక్ సుబ్బరాజు రాసిన సంగతి తెలిసిందే. దానిపై అదే వేడుకలో స్పందన కోరగా.. ''గేమ్ ఛేంజర్' స్టోరీ రాశాగానీ అది పక్కా శంకర్ విజన్‌తో రూపొందింది. నా కథను ఆయన తెరపైకి తీసుకొస్తే ఎలా ఉంటుందన్న దానికి ఆ సినిమా నిదర్శనం. ఆయన చిత్రాల ప్రభావంతోనే నేను దర్శకుడిగా మారా. నా కథతో శంకర్ మూవీ తీయడం ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకం. ఇటీవల విడుదలైన టీజర్ చాలా బాగుంది'' అని అన్నారు. యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా 2025 జనవరి 10న విడుదల కానుంది.





## 'ఈటీవీ విన్'లోకి 'క'.. ఆ రోజు నుంచే స్ట్రీమింగ్

ఇటీవల బాక్సాఫీసు ముందుకొచ్చి ప్రేక్షకులను థ్రిల్ చేసిన చిత్రం 'క' (KA). ఈ హిట్ మూవీ ఓటీటీ వేదికగా వినోదం పంచేందుకు సిద్ధమైంది. ఈ సినిమా డిజిటల్ హక్కులు ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఈటీవీ విన్' దక్కించుకున్న సంగతి తెలిసిందే. తాజాగా స్ట్రీమింగ్ డేట్‌ని సంస్థ ప్రకటించింది. ఈ నెల 28న నుంచి స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది. డాల్బీ **విజన్:** అట్మాస్‌లో సినిమాని ఆస్వాదించొచ్చని పేర్కొంది .ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌ను కిరణ్ అబ్బవరం హీరోగా నూతన దర్శకులు సుజిత్ సందీప్ సంయుక్తంగా తెరకెక్కించారు. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లు. దీపావళి సందర్భంగా అక్టోబరు 31న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా రూ.50 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. తెలుగుతోపాటు ఇతర భాషల్లోనూ విడుదల చేయాలని చిత్ర బృందం భావించినా సాధ్యపడలేదు. ఈ సినిమా మలయాళం వెర్షన్ థియేట్రికల్ రైట్స్ తీసుకున్న హీరో దుల్కర్ సల్మాన్.. కేరళలో శుక్రవారం విడుదల చేశారు. అక్కడా ఈ సినిమాకి మంచి స్పందన వస్తోంది. త్వరలో తమిళంలోనూ విడుదల కానుంది.కథేంటంటే: అభినయ వాసుదేవ్ (కిరణ్ అబ్బవరం) అనాథ. ఎప్పటికైనా తన తల్లిదండ్రులు తిరిగొస్తారన్న ఆశతో జీవిస్తుంటాడు. ఇతరుల ఉత్తరాలు చదువుతూ.. వాటిని తన సొంత వాళ్లే రాసినట్లు ఊహించుకుంటూ.. ఆ రాతల్లో తాను పోగొట్టుకున్న బంధాల్ని చూసుకుంటాడు. ఓసారి తన ఉత్తరం దొంగతనంగా చదివాడని మాస్టర్ గురునాథం (బలగం జయరాం) వాసును కొట్టడంతో ఆశ్రమం నుంచి పారిపోతాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు వాసు కృష్ణగిరికి వచ్చి అక్కడ కాంట్రాక్ట్ పోస్ట్‌మెన్‌గా ఉద్యోగంలో చేరతాడు. ఈ క్రమంలోనే పోస్ట్‌మాస్టర్ రంగారావు (అచ్యుత్ కుమార్) కూతురు సత్యభామ (నయన సారిక)తో ప్రేమలో పడతాడు.

## బర్త్‌డే స్పెషల్.. కొత్త సినిమా ప్రకటించిన నాగచైతన్య

అక్కినేని నాగచైతన్య తన అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్పెషల్ డే నాడు చైతన్య కొత్త సినిమాను ప్రకటించారు. '#NC24' పేరుతో ఇది రూపొందుతుంది. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈ చిత్రం రానుంది. కార్తిక్ దండు దర్శకత్వంలో పౌరాణిక కథ నేపథ్యంలో ఇది తెరకెక్కనుంది. ఈవిషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ పోస్టర్‌ను విడుదల చేసింది. విరూపాక్ష, కాంతార సినిమాలకు సంగీతం అందించిన అజనీశ్ లోక్‌నాథ్ '#NC24'కు స్వరాలు అందిస్తున్నారు.






## అలాంటి పాత్రలు ఎంచుకున్నందుకు విమర్శించారు: నిత్యా మేనన్

గోవాలోని పణజీలో భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగ (ఇఫ్ఫీ) వేడుకగా జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ వేడుకలో నటి నిత్యా మేనన్ పాల్గొని సినిమాల్లోని పాత్రల ఎంపిక గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. కొన్ని పాత్రలను ఎంపిక చేసుకున్నప్పుడు ఎదురయ్యే సవాళ్ల గురించి చర్చించారు.'ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తేలికపాటి పాత్రలను ఎంచుకున్నందుకు విమర్శించారు. ఆ తర్వాత కథలను ఎంపిక చేసుకునే విధానాన్ని మార్చుకున్నా. నటన అనేది భావోద్వేగానికి సంబంధించింది. దానికి వ్యక్తిగత అనుభవం అవసరం లేదు. సినిమాలో తల్లి పాత్ర పోషించడానికి అనుభవం అవసరం లేదు. దానిలో ఉండే భావోద్వేగాన్ని తెరపై చూపగలిగితే చాలు. మనం చేసే పాత్రలపై మనకు పూర్తి విశ్వాసం ఉండాలి. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వాటిని ఎంచుకుంటే గుర్తింపు లభిస్తుంది. మనసు ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. లేదంటే ఆ ప్రభావం మనం పోషించే పాత్రపై పడుతుంది. గతంలో నేను ఎప్పుడూ విచారంగా ఉండేదాన్ని. ఏడ్చే సన్నివేశాల్లో సులభంగా నటించేదాన్ని. ఎమోషనల్ సీన్‌లు తేలికగా చేసేదాన్ని. ఇప్పుడు అలాంటి సన్నివేశాలు చేయడం కొంచెం కష్టంగా మారింది. బహుశా నేనిప్పుడు చాలా ఆనందంగా ఉంటున్నానేమో' అని నిత్యా మేనన్ చెప్పారు

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657